క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

నల్లగొండ : పట్టణంలో 11కేవీ లైన్ పనుల మరమ్మతులు నిర్వహిస్తున్నందున పలు ప్రాంతాల్లో గురువారం ఉదయం 10 గంటల నుంచి 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏడీఈ వేణుగోపాలాచారి తెలిపారు. మిర్యాలగూడ రోడ్డు, ప్రకాశం బజార్, మాన్యం చెల్క, దరుషాఫ్రా కాలనీ, బస్ స్టాండ్, డాక్టర్స్ కాలనీ, బీటీఎస్, భారత్ గ్యాస్, ఏరియాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని సహకరించాలని కోరారు.

బకాయిలు ఇవ్వాలని వినతి

నల్లగొండ టౌన్ : ఆశా కార్యకర్తలకు రావాల్సిన సర్వే బకాయిలు వెంటనే ఇవ్వాలని కోరుతూ బుధవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం సూపరింటెండెంట్ గోవింద్‌కు ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు వినతిపత్రం అందజేశారు. దండెంపల్లి సత్తయ్య, అద్దంకి నర్సింహ, అవుట రవీందర్, ఎడవెల్లి ప్రేమలత, వీరభద్రమ్మ, సౌజన్య పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఏడీ ద్వారక్

నల్లగొండ టౌన్ : చేనేత కార్మిక సంఘ ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సరం 2025 క్యాలెండర్‌ను బుధవారం జౌళి శాఖ ఏడీ ద్వారక్ తన కార్యాలయంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్, కార్యాలయ డీఓ ప్రసాద్, ఏడీఓ గోపాల్, నాగరాజు, ఏల శ్రీనివాస్, గడ్డం దశరథ, కర్నాటి శ్రీరంగం పాల్గొన్నారు.

యానాల వీరారెడ్డికి నివాళి

నల్లగొండ టౌన్ : పట్టణంలోని శ్రామిక భవన్‌లో బుధవారం పీడీఎస్‌యూ నాయకుడు యానాల వీరారెడ్డి 31వ వర్ధంతి నిర్వహించారు. సీపీఐఎంఎల్ నాయకులు ఇందూరు సాగర్, నగేష్, బీవీచారి, అయోధ్య, శంకర్, నర్సింహ, వీరేష్ పాల్గొన్నారు.

25 నుంచి సీపీఎం రాష్ట్ర మహాసభలు

చండూరు : సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఈ నెల 25 నుంచి 28 వరకు జరిగే సీపీఎం రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బండ శ్రీశైలం పిలుపునిచ్చారు. బుధవారం చండూరు మండల పరిధిలోని నెర్మట గ్రామంలో పార్టీ గ్రామ శాఖ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ, చిట్టిమల్ల లింగయ్య, అంతిరెడ్డి, వెంకటయ్య, గ్రామ శాఖ కార్యదర్శి బల్లెం స్వామి, లక్ష్మమ్మ, పర్వతాలు, జహంగీర్, నారపాక శంకర్, నరసింహ, వెంకన్న, యాదయ్య, లింగమ్మ, హుస్సేన్ ఉన్నారు.

ఫొటోగ్రాఫర్‌కు అవార్డు


మనోహర్‌ను అభినందిస్తున్న ఎమ్మెల్యే వీరేశం

నకిరేకల్ : పట్టణానికి చెందిన ఫొటోగ్రాఫర్ గుడుగుంట్ల మనోహర్‌కు జాతీయ అవార్డు లభించింది. ఒడిషాలో హు స్పేస్ ఖాన్ సెవెంత్ నేషనల్ వర్క్‌షాప్ ఈ నెల 5,6 తేదీల్లో నిర్వహించారు. ఈ వర్క్ షాప్‌లో వివిధ రాష్ట్రాల నుంచి ఫొటోగ్రాఫర్లు పాల్గొన్నారు. అంతరించి పోతున్న గిరిజన జాతి బోండ తెగ, వారి సంప్రదాయ వేషధారణ, నృత్యాలు జీవనశైలిపై నిర్వహించిన ఈ వర్క్‌షాప్‌లో మనోహర్‌కు అవార్డు లభించింది. మనోహర్‌ను బుధవారం ఎమ్మెల్యే వేముల వీరేశం అభినందించారు.

నేత్ర దానం


కుటుంబ సభ్యులకు ధ్రువీకరణ పత్రం అందజేస్తున్న క్లబ్ సభ్యులు

రామగిరి(నల్లగొండ): నల్లగొండ పట్టణం హౌజింగ్‌బోర్డు కాలనీకి చెందిన కాసరాజు జయమ్మ(82) మంగళవారం అనారోగ్యంతో మృతి చెందింది. ఆమె కుటుంబ సభ్యుల అనుమతితో లయన్స్ క్లబ్ ఆఫ్ నల్లగొండ చారిటబుల్ ట్రస్టు, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ద్వారా జయమ్మ నేత్రాలను సేకరించారు. నేత్రాలను హైదరాబాద్ అగర్వాల్ కంటి ఆస్పత్రికి అందజేశారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు రామకృష్ణ, పుష్పలత, సంధ్యారాణి, డాక్టర్ చైతన్య, యాదా వాసుదేవ్, చిరునోముల చంద్రశేఖర్ పాల్గొన్నారు.

పత్తి లోడు ట్రాక్టర్ బోల్తా

మునుగోడు: పత్తి లోడుతో వెళ్తున్న ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తాపడింది. ఈ ఘటన మునుగోడు మండల కేంద్రం శివారులో బుధవారం జరిగింది. చండూరు మండలం గొల్లగూడెం గ్రామానికి చెందిన ఆవుల శ్రీను తాను పండించిన పత్తిని అమ్ముకునేందుకు ట్రాక్టర్‌లో వేసుకుని చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలోని పత్తి మిల్లుకు తీసుకెళ్తున్నాడు. మార్గమధ్యలో మునుగోడు శివారులో చిట్యాల రోడ్డుపై గల వంతె వద్ద ఉన్న మూలమలుపు వద్ద ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడింది.

సమస్యల వలయంలో గుండ్రాంపల్లి

- ఇళ్ల మధ్యే నిలుస్తున్న మురుగు
- సరిపడా లేని పారిశుద్ధ్య సిబ్బంది
- బస్టాండ్ లేకపోవడంతో ప్రయాణికుల పాట్లు


గుండ్రాంపల్లిలో ఇళ్ల మధ్య ఉన్న మురికి కాల్వ

చిట్యాల: మండలంలోని గుండ్రాంపల్లి గ్రామం రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడిన గ్రామాల్లో ఒకటి. ఈ గ్రామం చిట్యాల మండలంలోనే అతి ఎక్కువ జనాభా ఉన్న గ్రామం. అయితే గుండ్రాంపల్లి గ్రామంలో ఎన్నో సమస్యలు అపరిష్కృతంగా ఉండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

అసంపూర్తి మురికి కాల్వలు

జాతీయ రహదారి విస్తరణలో భాగంగా గుండ్రాంపల్లి గ్రామంలో రహదారి వెంట గల నివాస గృహాలు, దుకాణ సముదాయాలను తొలగించారు. అనంతరం గ్రామస్తులు దుకాణాలను, గృహాలను నిర్మించుకున్నారు. గ్రామంలో జాతీయ రహదారిని కరకట్టగా నిర్మించగా, గ్రామస్తుల రాకపోకల కోసం సర్వీస్ రోడ్డును గ్రామానికి ఇరువైపులా నిర్మించారు. కానీ సర్వీస్ రోడ్డులో అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మించలేదు. దీంతో గ్రామంలోని నివాస గృహాల వ్యర్థపు నీరు సర్వీస్ రోడ్డు వెంట ప్రవహిస్తోంది.

ఇళ్ల మధ్య పెరిగి కంపచెట్లు..

గుండ్రాంపల్లి గ్రామంలో పలు వార్డుల్లో డ్రెయినేజీలు అవసరాల మేరకు లేవు. దీంతో ఇళ్లల్లోని మురికి నీరు వీధుల్లో ప్రవహిస్తోంది. వీధుల్లో మురుగు నిల్వ ఉండడంతో ఈగలు, దోమలు వ్యాప్తి చెంది ప్రజలు విషజ్వరాలను బారిన పడే అవకాశం ఉంది. అంతేకాకుండా పలు ఇళ్ల మధ్య కంపచెట్లు పెరిగాయి.

గ్రామం వివరాలు..	
జనాభా	3455
స్త్రీలు	1765
పురుషులు	1690
నివాసగృహాలు	868
ఓటర్లు	3075
స్త్రీలు	1545
పురుషులు	1530

బస్టాండ్ లేకపోవడంతో..

గ్రామంలో జాతీయ రహదారి విస్తరణకు ముందు బస్టాండ్ ఉండేది. కానీ రహదారి విస్తరణలో దానిని తొలగించారు. గ్రామంలో బస్టాండ్ లేకపోవడంతో ప్రయాణికులు బస్సుల కోసం ఎండలో నిలబడాల్సి వస్తోంది.

మరికొన్ని సమస్యలు..

- గుండ్రాంపల్లిలో పూర్తిస్థాయిలో సీసీ రోడ్లు లేవు.
- హైవే రోడ్డు వెంట నిర్మించిన సర్వీస్ రోడ్డుపై పూర్తిస్థాయిలో విద్యుత్ లైట్లను ఏర్పాటు చేయలేదు.
- గ్రామంలోని పలు వీధుల్లో ఇళ్ల మీదుగా విద్యుత్ తీగలు వెళుతుండడంతో ప్రమాదాలు పొంచి ఉన్నాయి.
- గ్రామం నుంచి శ్మశానవాటికకు వెళ్లే దారి సరిగ్గా లేదు.
- గ్రామ అవసరాలకు అనుగుణంగా పారిశుద్ధ్య సిబ్బంది లేరు.
- గ్రామంలో అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూం ఇళ్లను పూర్తి చేసి అర్హులకు పంపిణీ చేయాల్సి ఉంది.
- గ్రామంలో అనుమతులు లేకుండా ఇళ్లు, వ్యాపార సముదాయాల నిర్మిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదు.
- గ్రామంలోని విద్యుత్ తీగలకు మూడో వైరు లేక లైట్లు నిరంతరం వెలుగుతున్నాయి.

బస్టాండ్ ఏర్పాటు చేయాలి



మా గ్రామంలో సర్వీస్ రోడ్డు వెంట మురికి కాల్వలు లేక ఇబ్బందులు పడుతున్నాం. గ్రామంలో ఇళ్ల మధ్య పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా ఉంది. బస్టాండ్ ఏర్పాటు చేయాలి. గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాలు ఏర్పాటు చేయాలి.

–బొడిగె బాలరాజు, గుండ్రాంపల్లి

తగిన చర్యలు తీసుకుంటాం

గుండ్రాంపల్లి గ్రామంలో సమస్యలను గుర్తించి తగిన చర్యలు తీసుకుంటాం. గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణకు ఏర్పాట్లు చేస్తాం. నిధులు మంజూరైన వెంటనే గ్రామంలో అవసరమైన చోట సీసీ రోడ్ల నిర్మాణం చేపడతాం.

–సత్యనారాయణ, ఎంపీఓ, చిట్యాల

లబ్ధిదారులకు ఇళ్లను స్వాధీనం చేయాలి


మాట్లాడుతున్న తుమ్మల వీరారెడ్డి

నల్లగొండ టౌన్ : పట్టణంలో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇళ్ల వద్ద అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించి లబ్ధిదారులకు ఇళ్లను వెంటనే స్వాధీనం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నల్లగొండ పట్టణంలోని గడియారం సెంటర్‌లో డబుల్ బెడ్ రూం ఇళ్ల సాధన కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలో బుధవారం ఆయన పాల్గొని మాట్లాడారు. ఇళ్లను నిర్మించి ఎనిమిది సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఎంపికైన లబ్ధిదారులకు ఇళ్లను స్వాధీనం చేయకపోవడం అన్యాయమన్నారు. నిరుపేదలు అద్దె ఇళ్లలో ఉంటూ అనేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో దండెంపల్లి సత్తయ్య, ఎండీ సలీం, తుమ్మల పద్మ, అద్దంకి నర్సింహ, పాక లింగయ్య, ఊట్కూరి మధుసూదన్‌రెడ్డి, కోట్ల అశోక్ రెడ్డి, అవుట రవీందర్, గంజి నాగరాజు, సుజాత, నాగిని, విజయలక్ష్మి, అన్నపూర్ణ, రజిత, కల్లూరి లక్ష్మి, సుల్తాన్, రవీంద్రమ్మ, శివకుమారి, ప్రభాకర్, యాదయ్య, మల్లం మహేష్, పాలాది కార్తీక్, గుండాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

రైతుకూలీ సంఘం ఆధ్వర్యంలో నిరసన


నిరసన తెలియజేస్తున్న నాయకులు

నల్లగొండ టౌన్ : కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన రైతాంగ వ్యతిరేక చట్టాలను నిరసిస్తూ బుధవారం అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో స్థానిక సుభాష్ విగ్రహం వద్ద నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కోటేశ్వర్‌రావు, మాట్లాడుతూ కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పిస్తామని, రైతాంగ నల్ల చట్టాలను రద్దు చేస్తామని ప్రధాని నరేంద్రమోదీ హామీ ఇచ్చి అమలు చేయకుండా రైతులను మోసం చేశారన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతాంగ వ్యతిరేక విధానాలను విడనాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు జ్వాల వెంకటేశ్వర్లు, కార్యదర్శి చిరంజీవి, ఉపేంద్ర, సాగర్, నగేష్, బీవీచారి, నర్సింహ, అంజి, శంకర్ పాల్గొన్నారు.

విద్యార్థులకు టై, బెల్టులు పంపిణీ


టై, బెల్టులు అందజేస్తున్న గోనారెడ్డి

కనగల్: మండలంలోని చిన్న మాదారం ఉన్నత పాఠశాలలో ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థులకు టై, బెల్టులు అందజేశారు. కార్యక్రమంలో ప్రతీక్ ఫౌండేషన్ సీఈఓ ఎంవీ గోనారెడ్డి పాల్గొని మాట్లాడుతూ పదో తరగతి ఫలితాల్లో 10 జీపీఏ సాధించిన విద్యార్థులకు ప్రతీక్ ఫౌండేషన్ తరఫున ఆర్థికసాయం అందిస్తామన్నారు. పాఠశాల గ్రంథాలయానికి పుస్తకాలు అందజేసినట్లు తెలిపారు. గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు వి.పద్మ, పల్ రెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పల్‌రెడ్డి రాంరెడ్డి, మాజీ సర్పంచ్ దేప నరేందర్‌రెడ్డి, హుస్సేన్, రమేష్ రెడ్డి, రచయిత కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, మధుసూదన్, శశిరేఖ, ఉమా, వాసు, రాజు విద్యార్థులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాల నిర్మూలనపై అవగాహన


మాట్లాడుతున్న ఎస్‌ఐ రవీందర్

కట్టంగూర్ : మాదక ద్రవ్యాల నిర్మూలనకు కృషి చేయాలని ఎస్‌ఐ ఎం రవీందర్ అన్నారు. బుధవారం అయిటిపాముల బాలికల గిరిజన ఆశ్రమ పాఠశాలలో విషన్ పరివర్తనలో భాగంగా విద్యార్థులకు సైబర్ నేరాలు, గంజాయి, డ్రగ్స్, సోషల్ మీడియా, 100 డయల్, షీటీం పనితీరు, మానవ అక్రమ రవాణా, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనపై అవగాహన కల్పించారు. జాగృతి పోలీస్ కళాబృందం కళాజాత నిర్వహించారు. షీటీం ఏఎస్‌ఐ రుకియాసుల్తానా, హెచ్‌ం, పోలీసు సిబ్బంది సత్యనారాయణ, వెంకన్న పాల్గొన్నారు.

సబ్సిడీలు నిలిపివేయడం అన్యాయం

నకిరేకల్ : ప్రభుత్వం ఈ నెల 1 నుంచి టాక్స్ మోటార్ క్యాబ్ సబ్సిడీలు ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు నిలిపివేస్తున్నట్లు ప్రకటించడం అన్యాయమని కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు వంటిపాక కృష్ణ అన్నారు. నకిరేకల్ పట్టణంలోని సీపీఎం కార్యలయంలో బుధవారం జరిగిన కేవీపీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇండస్ట్రీయల్ ద్వారా నిరుపేదలకు, నిరుద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సబ్సిడీ వాహనాలు, పరిశ్రమలు స్వయం ఉపాధి పథకాలకు ఇచ్చే సబ్సిడీ యథావిధిగా కొనసాగించాలన్నారు. సబ్సిడీ నిలిపివేయడం వల్ల పేదలకు అన్యాయం జరుగుతుందన్నారు. సీహెచ్ రామస్వామి, వంగూరి వెంకన్న, నాగార్జున, జమదగ్ని, అశోక్, సైదులు, విజయేందర్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ కార్యాలయంపై దాడి అప్రజాస్వామికం

చిట్యాల: బీజేపీ కార్యాలయంపై దాడి చేసి పార్టీ నాయకులను గాయపర్చడం అప్రజాస్వామికమని బీజేపీ జిల్లా అధ్యక్షుడు వర్షిత్‌రెడ్డి అన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై కాంగ్రెస్ నాయకుల దాడికు నిరసనగా బుధవారం చిట్యాలలో నాగం వర్షిత్‌రెడ్డి ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసేందుకుగా ప్రయత్నించారు. దీంతో చిట్యాల ఎస్‌ఐ ఎస్.ధర్మా ఆధ్వర్యంలోని పోలీసులు అడ్డుకున్నారు. అనంతరం బీజేపీ నాయకులు రహదారిపై నిరసనకు దిగారు. దాడులకు పాల్పడిన కాంగ్రెస్‌లను ఆ పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని వర్షిత్‌రెడ్డి డిమాండ్ చేశారు. బీజేపీ మండల అధ్యక్షుడు పొట్లపల్లి నర్సింహ, చిట్యాల పట్టణ అధ్యక్షుడు కూరెళ్ల శ్రీను, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి మాస శ్రీనివాస్, కిసాన్‌మోర్చా జిల్లా కార్యదర్శి కన్నెబోయిన మహాలింగం, మల్లేష్, రవివర్మ, లింగస్వామి, సత్యం, వెంకటేష్, విష్ణు, నాగచారి, ఉదయ్ పాల్గొన్నారు.

దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి

రామగిరి(నల్లగొండ): బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మాదగోని శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. దాడిని ఖండిస్తూ నల్లగొండ మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు పథకం ప్రకారం బీజేపీ కార్యాలయం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లుపై దాడికి పాల్పడ్డారని అన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు బోగరి అనిల్‌కుమార్, కార్యదర్శి కొత్తపల్లి ప్రమోద్, కె.వెంకట్‌రెడ్డి, బాకి నరసింహ, పాలకురి రవి, నాగరాజుగౌడ్, రేగట్టె రుక్మాగౌడ్, కొత్లపల్లి వెంకట్, పోతెపాక శంకర్, సూరికంటి వెంకట్‌రెడ్డి, బుచ్చయ్యయాదవ్, లక్ష్మణ్‌యాదవ్, పరమేష్, నరేందర్, రాజశేఖర్, జానకిరాములు, సుదర్శనచారి, యాదగిరి, యాదయ్య పాల్గొన్నారు.

మునుగోడు: హైదరాబాద్‌లోని బీజేపీ కార్యాలయంపై దాడిచేసిన యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను కఠినంగా శిక్షించాలని బీజేపీ జిల్లా కార్యదర్శి బొడిగే అశోక్ గౌడ్ డిమాండ్ చేశారు. బీజేపీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం మునుగోడు అంబేద్కర్ చౌరస్తాలో స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. విషయం తెలుసుకున్న ఎస్‌ఐ రవి రాస్తారోకో జరిగే ప్రదేశానికి చేరుకుని బీజేపీ నాయకులను అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. అనంతరం వ్యక్తిగత పూచీకత్తుపై విడుదల చేశారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు పెంబళ్ల జానయ్య, భవనం మధుసూదన్ రెడ్డి, మాదగోని నరేందర్ గౌడ్, కర్నాటి లింగయ్య, పుల్కరం సైదులు, బండారి యాదయ్య, లింగస్వామి, అక్కెనపల్లి సతీష్, గాలయ్య, క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

చండూరు, గట్టుప్పల్ మండలాల్లో..

చండూరు: బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యాలయంపై కాంగ్రెస్ పార్టీ నాయకులు దాడి చేయడాన్ని ఖండిస్తూ చండూరు మండల కేంద్రంలో బీజేపీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కోమటి వీరేశం, బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి నకిరేకంటి లింగస్వామి గౌడ్, పిన్నింటి నరేందర్‌రెడ్డి, బూత రాజు శ్రీహరి, బొబ్బిలి శివ, పడసనబోయిన శ్రీను, రావిరాల శ్రీనివాస్, పేర్ల గణేశ్, సామ వెంకట్‌రెడ్డి, జెట్టి యాదయ్య, సోమ శంకర్, శివ, కటకం నరేష్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా గట్టుప్పల్‌లో బీజేపీ నాయకులు నిరసనలు తెలిపారు. చిలువేరు దుర్గయ్య, బ్రహ్మయ్య, పరమేశం, రాజు, నర్సింహ, కొంగరి పాండు, చెరుపల్లి పరమేశం, భిక్షం, గుర్రం శ్రీనివాస్, ప్రదీప్, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.


చిట్యాల : రోడ్డుపై నిరసన తెలుపుతున్న బీజేపీ నాయకులు


రామగిరి(నల్లగొండ): నిరసన వ్యక్తం చేస్తున్న బీజేపీ నాయకులు


మునుగోడు: రాస్తారోకో చేస్తున్న నాయకులు


చండూరు మున్సిపల్ కేంద్రంలో..

ధనుర్మాస వేడుకలు



నల్లగొండ పట్టణంలోని సిద్ధార్థ కాలనీ శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో నృత్యం చేస్తున్న చిన్నారులు




రామగిరి శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో దీపాలు వెలిగిస్తున్న మున్సిపల్ కౌన్సిలర్ బుర్రి చైతన్య తదితరులు


చిట్యాల: నేరడ గ్రామంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయంలో..

పశువైద్య కేంద్రం తనిఖీ

మర్రిగూడ: మండల కేంద్రంలోని ప్రాథమిక పశువైద్య కేంద్రాన్ని బుధవారం జిల్లా పశువైద్య, పశు సంవర్ధకశాఖ అధికారి డాక్టర్ ఖాద్రీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ పి.సురేందర్, ఎ.ఎల్లేష్ పాల్గొన్నారు.

108 వాహనం..

తిప్పర్తి : మండల కేంద్రంలో బుధవారం 108 వాహనాన్ని జిల్లా మేనేజర్ మధు తనిఖీ చేశారు. అదేవిధంగా రికార్డులు పరిశీలించారు. కార్యక్రమంలో సిబ్బంది రమ్య, జి.చంద్రశేఖర్ ఉన్నారు.

కంటి పరీక్ష కేంద్రం పరిశీలన

కట్టంగూర్ : జాతీయ రహదారిపై వాహనాలు నడిపే డ్రైవర్ల కోసం కట్టంగూర్ గ్రామ శివారులో ఏర్పాటు చేసిన కంటి పరీక్ష కేంద్రాన్ని బుధవారం ఎస్‌ఐ ఎం రవీందర్ పరిశీలించారు. ఈసందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ కంటి సమస్యలున్న ప్రతి డ్రైవర్ కంటి పరీక్షలు చేయించుకుని ఉచితంగా అందజేసే అద్దాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. వైద్య, ఎంపీఐ, పోలీసు సిబ్బంది ఉన్నారు.

మెరుగైన వైద్యం అందించండి

నకిరేకల్ : వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా ఉప ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి సూచించారు. ఓగోడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బందితో సమావేశమై జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్షించారు. గర్భిణుల నమోదు, వ్యాధి నిరోధక టీకాలు, అసంక్రమణ వ్యాధులు, క్షయ, కుష్టు వ్యాధుల నివారణపై అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో స్థానిక ఆరోగ్య కేంద్రం అధికారి డాక్టర్ ఝెగిస్వీ, హెచ్ఈఓ నర్సింహాచారి తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం అందజేత

కట్టంగూర్ : మండలంలోని చెర్వుఅన్నారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉమ్మడి నల్లగొండ జిల్లా జూనియర్ బాలుర హ్యాండ్‌బాల్ జట్టు ఎంపికకు నిర్వహిస్తున్న శిక్షణ శిబిరాన్ని బుధవారం ఎంపీడీఓ జ్ఞానప్రకాశ్‌రావు పరిశీలించారు. క్రీడాకారులకు పాలు, గుడ్లు, పండ్లు పంపిణీ చేశారు. చింతకాలయ పుల్లయ్య, ఇన్‌చార్జ్ హెచ్ఎం పాదూరి రాంమోహన్‌రెడ్డి, కోటిలింగం, నాగేషం, లింగయ్య, సంపత్‌కుమార్ ఉన్నారు.

బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

నకిరేకల్ : గురుకుల పాఠశాలల్లో విద్యార్థుల ఫుడ్ పాయిజన్‌కు కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి ముస్కు రవీందర్ ప్రభుత్వాన్ని కోరారు. నకిరేకల్‌లో బుధవారం జరిగిన ఎస్ఎఫ్ఐ డివిజన్ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోని గురుకులాల్లో వరుసగా ఫుడ్ పాయిజన్ ఘటనలు నమోదవుతున్నా ప్రభుత్వం పట్టించుకోడం లేదన్నారు. సంపత్, బబ్లు, సందీప్, మహేష్, రాము పాల్గొన్నారు.

'ఇష్టారాజ్యంగా ఫీజుల వసూలు'

నార్కట్‌పల్లి : ప్రైవేటు పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థుల నుంచి ఇష్టారాజ్యంగా పరీక్ష ఫీజు వసూలు చేస్తున్నారని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పల్లగొర్ల మోదీరాందేవ్ ఆరోపించారు. బుధవారం ఆయన నార్కట్‌పల్లి మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఫీజు రూ.125 చెల్లించాల్సి ఉంటే రూ.2500 వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ సమావేశంలో బీసీ యువజన సంఘం జిల్లా కన్వీనర్ ఎడ్ల మహాలింగం, భాస్కర్, మల్లారెడ్డి, సుధీర్, రామన్న తదితరులు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ

చిట్యాల: మండలంలోని గుండ్రాంపల్లి, ఏపూరు, బోయగుబ్బ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల్లో నాలుగో తరగతి విద్యార్థులకు బుధవారం విపంచి ఫౌండేషన్ చైర్మన్ అనుముల శ్రీనివాస్ గురుకుల ప్రవేశ పరీక్ష స్టడీ మెటీరియల్ అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం వెంకట్‌రెడ్డి, గరిషే అంజయ్య, కోమటిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, కూరెళ్ల నర్సింహాచారి, వెల్లంకి లక్ష్మణాచారి, ఉపాధ్యాయులు గోపగోని శ్రీనివాస్, అనురాధ, శాంతి, కృష్ణ పాల్గొన్నారు.


స్టడీ మెటీరియల్ అందజేస్తున్న అనుముల శ్రీనివాస్

క్యారమ్స్ పోటీలను వీక్షించిన ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్ : ఏపీలోని నెల్లూరు జిల్లా కేంద్రంలో 29వ ఆల్ ఇండియా ఫెడరేషన్ క్యారమ్స్ టోర్నమెంట్‌ను బుధవారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభించారని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయ సిబ్బంది తెలిపారు. ఆయన వెంట పలువురు స్థానిక నేతలు ఉన్నారు.


క్యారమ్స్ పోటీలను వీక్షిస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

వైభవంగా అయ్యప్పస్వామి పడిపూజ

నాంపల్లి : మండల కేంద్రంలోని శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో బుధవారం శ్రీ అయ్యప్ప మండల మహాపడి పూజ గజ్జల కృష్ణారెడ్డి–అనంతలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. పడిపూజకు స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సతీమణి లక్ష్మి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాలధారులకు 41 రోజులు నిత్యం అన్నప్రసాదం దాత గజ్జల శివారెడ్డిని అయ్యప్ప గురుస్వామి తల్లోజు నర్సింహస్వామి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.


పూజలో పాల్గొన్న కోమటిరెడ్డి లక్ష్మి

చైనా మాంజా విక్రయిస్తే కఠిన చర్యలు

చిట్యాల: చైనా మాంజా గాలిపటాలను అమ్మితే షాపుల యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎఫ్ఎస్ఓ మల్లారెడ్డి హెచ్చరించారు. చిట్యాల పట్టణంలోని పలు షాపులను బుధవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చైనా మాంజాల వల్ల మనుషులతోపాటు పక్షులకు, పర్యావరణానికి ముప్పు పొంచి ఉందన్నారు. ఆయన వెం ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ మామిడి నర్సింహ ఉన్నారు.